ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09.11.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాల

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికా పర్యటనలో భాగంగా గత రాత్రి అంగోలా చేరుకున్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు డెహ్రాడూన్ సందర్శించి ఉత్తరాఖండ్ రాష్ట్రావతరణ రజతోత్సవాల్లో పాల్గొంటారు.

3. బీహార్ శాసనసభ ఎన్నికల రెండవ దశ ప్రచారానికి ఈరోజు చివరి రోజు కావడంతో హోరాహోరీగా ప్రచారం కొనసాగుతోంది.

4. బ్రిస్బేన్‌లోని గబ్బాలో భారత్ , ఆస్ట్రేలియా మధ్య జరిగిన చివరి క్రికెట్ T20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో భారత్ 2-1తో సిరీస్ ను గెలుచుకుంది.

**PREZ - AFRICA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆఫ్రికా పర్యటనలో భాగంగా గత రాత్రి అంగోలా చేరుకున్నారు. ఈ సంవత్సరం రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు 40 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ రోజు రాష్ట్రపతి ముర్ము లువాండాలోని అధ్యక్ష భవనంలో అంగోలా అధ్యక్షుడు జోవో మాన్యుయెల్ లౌరెంకోతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. తర్వాత రెండు దేశాలు పరస్పర ప్రయోజనాల ఒప్పందాలపై సంతకాలు చేస్తారు.

**NSD**

**PM-DEHRADUN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు డెహ్రాడూన్ సందర్శించి ఉత్తరాఖండ్ రాష్ట్రావతరణ రజతోత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఒక స్మారక తపాల బిళ్ళను ఆవిష్కరిస్తారు. 8 వేల కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 930 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, 7 వేల 200 కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు. మంచినీరు, సేద్యపు నీరు, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. అమృత్ పథకం కింద 23 జోన్లలో మంచినీటి సరఫరాకు సంబంధించిన ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

**NSD**

**EVE BIHAR CAMPAIGNING**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండవ దశ ప్రచారం హోరాహోరీగా కొనసాగుతోంది. ఈ దశలో, 20 జిల్లాల్లోని 122 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం పోలింగ్ జరుగుతుంది. NDA, మహాఘుట్బంధన్, ఇతర పార్టీల సీనియర్ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించి తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేస్తున్నారు. బెట్టియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోది, రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్‌లకు అభివృద్ధి పట్ల ఎలాంటి ఆందోళన లేదని ఆరోపించారు. రెండు పార్టీల నాయకులు అభివృద్ధి, ఉపాధిపై ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన అన్నారు.

(S/B-PM)

దినారాలో ప్రచారం చేసిన బిజెపి సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్ సింగ్, బీహార్ అభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం అవసరమని, ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు ఈ స్థిరత్వం వస్తుందని అన్నారు. మరో బిజెపి నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సుపాల్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ... ఆర్జేడీ, కాంగ్రెస్ చొరబాటుదారులకు మద్దతు ఇస్తున్నాయని ఆరోపించారు. జెహానాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, జనతాదళ్ (యునైటెడ్) అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నితీష్ కుమార్, బీహార్‌లో తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో భయానక వాతావరణం ముగిసిందని

అన్నారు. బిజెపి నాయకుడు , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పలు బహిరంగ సభలలో ప్రసంగించారు.

మరోవైపు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ పూర్నియాలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ... బీహార్‌లో ఎన్డీఏ 20 సంవత్సరాలుగా అధికారంలో ఉందని , అయినప్పటికీ ఉపాధి కోసం వలసలు కొనసాగుతునే ఉన్నాయని ఆమె ఆరోపించారు. గయా జిల్లాలోని బారాచట్టిలో ఆర్జేడీ నాయకుడు తేజస్వి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ... తమ నిజమైన పోరాటం నిరుద్యోగంపైనేనని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మధుబనిలోని రాజ్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. జన్ సురాజ్ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ... బీహార్‌లో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు లేవని , రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు , పారిశ్రామిక అభివృద్ధి కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని ఆయన అన్నారు.

**NSD**

**PM-CONFERENCE-LEGAL AID**

సుప్రీంకోర్టులో జరిగే న్యాయ సహాయ పంపిణీ విధానాలను బలోపేతం చేయడంపై జాతీయ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న న్యూఢిల్లీలో ప్రారంభించారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ (NALSA) రూపొందించిన కమ్యూనిటీ మధ్యవర్తిత్వ శిక్షణ మాడ్యూల్‌ను ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ మోదీ.. సామాజిక, ఆర్థిక, అంశాలకు అతీతంగా అందరికీ న్యాయం సమానంగా చేకూరినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు.

**BITE - MODI**

దేశ పౌరులకు అవసరమైన న్యాయ సహాయం సేవలు అందించడంలో జాతీయ న్యాయ సేవల అథారిటీ (NALSA) కీలక పాత్ర పోషించిందని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ అన్నారు. నల్సా కింద చట్టపరమైన కార్యకలాపాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 400 కోట్ల రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు.

**BITE - MEGWAL**

రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్, ప్యానెల్ లాయర్లు, పారా-లీగల్ వాలంటీర్లు, శాశ్వత లోక్ అదాలత్‌లు, న్యాయ సేవల సంస్థల ఆర్థిక నిర్వహణ వంటి న్యాయ సేవల వ్యవస్థలోని కీలక అంశాలపై చర్చిస్తారు.

**NSD**

**BIRLA – CPA**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా రేపు నాగాలాండ్‌లోని కోహిమాలో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (CPA) ఇండియా రీజియన్ జోన్-3 22వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తారు. రెండు రోజుల సమావేశంలో ఈశాన్య ప్రాంతంలోని ఎనిమిది రాష్ట్రాల అధ్యక్ష అధికారులు , ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. విధానం, పురోగతి, ప్రజలు అనేది ఈ సమావేశాల ఇతివృత్తం. ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడంలో, పార్లమెంటరీ ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడంలో , ఈశాన్య ప్రాంతాలకు మౌలిక సదుపాయాల అభివృద్ధి, యాక్ట్ ఈస్ట్ పాలసీ వంటి నిర్దిష్ట ప్రాంతీయ సమస్యలను పరిష్కరించడంలో CPA ఇండియా రీజియన్ జోన్-3 ముఖ్యమైన పాత్ర పోషించిందని లోక్‌సభ సచివాలయం తెలిపింది.

**NSD**

**VP KARNATAKA VISIT**

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈరోజు కర్ణాటకలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతి హసెన్ లో ఆధ్యాత్మిక గురువు ఆచార్య శాంతి సాగర్ మహరాజ్ కు నివాళులర్పిస్తారు. మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో కూడా ఉప రాష్ట్రపతి పాల్గొంటారు. మైసూరులో జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 16వ స్నాతకోత్సవ కార్యక్రమానికి రాధాకృష్ణన్ హాజరవుతారు. కర్ణాటకలో అత్యంత ప్రముఖ సన్యాస కేంద్రాల్లో ఒకటైన సుత్తూర్ మఠాన్ని కూడా ఉపరాష్ట్రపతి సందర్శిస్తారు. అనంతరం శ్రీ చాముండేశ్వరీ దేవీ, చెలువ నారాయణ స్వామి వారి ఆలయాల్లో ఉప రాష్ట్రపతి రాధా కృష్ణన్ పూజలు చేస్తారు.

NSD

**RIJIJU- PARLIAMENT SESSION**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు కొనసాగుతాయి. శీతాకాల సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వ

ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు.

NSD

**CRICKET:**

బ్రిస్బేన్‌లోని గబ్బాలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన చివరి క్రికెట్ T20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో భారత్ 2-1తో సిరీస్ ను గెలుచుకుంది. ఆట నిలిచే ముందు, భారత్ వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది , శుభ్‌మాన్ గిల్ 29 పరుగులు , అభిషేక్ శర్మ 23 పరుగులు చేశారు. అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యాడు.

NSD

**SJ ::JAIRAJ MP-II 09.11.2025**

**PREZ - AFRICA VISIT**

President Droupadi Murmu has reached Angola for the first leg of her two-nation State Visit to Africa. She landed in the Capital city of Luanda last evening (11 PM IST). This is the first State Visit by an Indian Head of State to Angola. The visit assumes significance as the two countries are celebrating 40 years of diplomatic relations this year. The visit marks the second high level meeting between the two countries this year. Earlier in May, Angola's President had visited New Delhi. Today (Sunday), President Murmu will hold bilateral talks with the Angolan President, João Manuel Gonçalves Lourenço, at the Presidential Palace in Luanda. The two countries are likely to sign and exchange MoUs on issues of mutual interests following this.

The deliberations are likely to take forward the issues discussed between the two countries in the previous high-level talks held in New Delhi in May this year. Our correspondent covering the visit has more on this…

**(V/C - Manish Shiva)**

***Earlier this year, when the President of Angola met Prime Minister Modi, India approved a 200 million dollar Line of Credit to help Angola modernise its defence forces. Both countries are now holding talks to finalise this agreement, which could also faciliate***

***Angola to source defence equipment from India. Angola is already India's second-largest energy supplier from Africa. With the discovery of new oil fields there, India can support Angola in refining and oil exploration projects. India can also help Angola achieve food security by sharing agricultural technology and equipment. During the current visit, both sides may also discuss cooperation in healthcare, space technology, and digital public infrastructure. They could further strengthen partnerships under global initiatives like the International Solar Alliance, the Coalition for Disaster Resilient Infrastructure, the Global Biofuel Alliance, and the International Big Cat Alliance. Manish Shiva, Akashvani News, Angola.***

**BS EP-I 08-11-25**

**EVE BIHAR CAMPAIGNING**

Campaigning for the second phase of Bihar Assembly elections continued on a feverish pitch on the penultimate day of canvassing today. In this phase, voting will take place on Tuesday in 122 assembly constituencies across 20 districts. Senior leaders from the NDA, Mahagathbandhan, and other parties today made a last ditch efforts to garner support for their candidates by holding rallies and public meetings across the state. Addressing an election rally in Bettiah, senior BJP leader and Prime Minister Narendra Modi alleged that Rashtriya Janata Dal and Congress have no concern for development. He said leaders of both parties are misleading people on development and employment.

**(S/B-PM)**

Senior BJP leader Rajnath Singh, while campaigning in Dinara, said, a stable government is needed for the development of Bihar, and this stability will come when NDA returns to power. Another BJP leader and Union Home Minister Amit Shah, in a public meeting in Supaul, alleged that the RJD and Congress support infiltrators. Addressing a public meeting in Jehanabad, Janata Dal (United) President and Chief Minister Nitish Kumar said the atmosphere of fear has ended in the state after he took charge in Bihar. BJP leader and Uttar Pradesh Chief Minister Yogi Adityanath also addressed several public meetings today.

On the other hand, Senior Congress leader Priyanka Gandhi addressed a rally in Purnia. She accused that NDA has been in power in Bihar for 20 years, but still migration for employment remains a major problem. Rashtriya Janata Dal leader Tejashwi Prasad Yadav said in Barachatti in Gaya district, that his real fight is against unemployment. Samajwadi Party President Akhilesh Yadav also addressed a public meeting in Rajnagar in Madhubani. Jan Suraaj founder Prashant Kishor criticized the NDA, asserting that Bihar lacks factories and jobs. He said that voters are demanding employment opportunities and industrial development in the state.

**<><><>DHARMENDRA/PATNA/ MAIL/ GAURAV/ANI/1936 HRS**

**PM - LEGAL AID**

Prime Minister Narendra Modi inaugurated the National Conference on Strengthening Legal Aid Delivery Mechanisms at the Supreme Court of India in New Delhi this evening. The Prime Minister also launched the Community Mediation Training Module prepared by the National Legal Services Authority (NALSA). Addressing the gathering on the occasion the Prime Minister said, social justice can be ensured only when justice reached everyone irrespective of their social or financial background. He also stressed on making the legal documents available in local language.Mr Modi said, in the last few years, government has taken several steps to enhance the ease of Justice. He said that promoting legal awareness is a key priority for the government.

(**Byte - Narendra Modi)**

Law and Justice Minister Arjun Ram Meghwal said that the National Legal Services Authority, NALSA has played an important role in providing legal assistance and services to citizens in need. He underscored that the initiatives like Tele-Law and Legal Services are being implemented in the country to ensure access to justice for the last person in line. Mr Meghwal said, under the Tele-Law, which was launched in 2017, more than one crore beneficiaries across the country have received pre-litigation advice. He added that the budget allocation for legal aid activities under NALSA has also been significantly increased from 68 crore rupees in 2015-16 to 400 crore rupees in the current financial year.

(**Byte - Arjun Ram Meghwal)**

he two-day conference will deliberate on key aspects of the legal services framework such as the Legal Aid Defense Counsel System, panel lawyers, para-

legal volunteers, permanent Lok Adalats and the financial management of legal services institutions.

**<><>DIPENDRA/1758 HRS**

**SJ MP-I 09.11.25**

**PM-DEHRADUN**

Prime Minister Narendra Modi will visit Dehradun today to participate in a programme marking the Silver Jubilee celebration of the formation of Uttarakhand. During the visit, the Prime Minister will also launch a commemorative postal stamp to mark the occasion and address the gathering. He will inaugurate and lay the foundation stones for various development projects worth over 8 thousand crores rupees, including the inauguration of projects worth over 930 crores rupees and the foundation stone laying of projects worth over 7 thousand crores rupees. These projects cater to several key sectors including drinking water, irrigation, technical education, energy, urban development, sports, and skill development.

The Prime Minister will also release a support amount of 62 crores rupees to more than 28,000 farmers directly into their bank accounts under PM Fasal Bima Yojana. The projects that will be inaugurated by Prime Minister include Dehradun water supply coverage for 23 zones under AMRUT scheme, electrical substation in Pithoragarh district, solar power plants in government buildings, AstroTurf Hockey Ground at Haldwani Stadium in Nainital, among others.

He will lay the foundation stone of two key hydro-sector related projects - Song Dam Drinking Water Project which will supply 150 million liters per day drinking water to Dehradun and Jamarani Dam Multipurpose Project in Nainital, which will provide drinking water, support irrigation and electricity generation. Other projects whose foundation stone will be laid include electrical substations, establishment of Women’s Sports College in Champawat, state-of-the-art dairy plant in Nainital, among others.

**<><>PALLAVI/0503 HRS**

**SJ MP-I 09-11-2025**

**BIRLA - CPA**

Lok Sabha Speaker Om Birla will inaugurate the 22nd Annual Conference of the Commonwealth Parliamentary Association (CPA) India Region Zone -3 in Kohima, Nagaland tomorrow. The two-day Conference will witness participation from Presiding Officers, MPs and MLAs of of eight States of the Northeastern region. The theme of the Conference is Policy, Progress and People: Legislatures as Catalysts of Change.

Lok Sabha Secretariat has said that CPA India Region Zone -3 has played an important role in fostering regional cooperation, promoting parliamentary best practices, and addressing specific regional issues like infrastructure development and the Act East Policy for the Northeast.

<><>CB/DIPENDRA/2046

**BS EP-1 8.11.2025**

**VP-KARNATAKA VISIT**

Vice-President CP Radhakrishnan will visit to Karnataka tomorrow. During his visit, the Vice President will pay homage to a Jain monk and spiritual leader Acharya Shanti Sagar Maharaj at Hasan. He will also participate in the installation ceremony of the Maharaj's idol and naming ceremony of the fourth hill. Mr Radhakrishnan will attend the sixteenth Convocation Ceremony of JSS Academy of Higher Education and Research at Mysuru. He will also visit the old premises of Suttur Math, one of the most prominent monastic centers in Karnataka. The Vice President will also offer prayers at the Shree Chamundeshwari Devi Temple and the Cheluvanarayana Swamy Temple.

**<><>RISHU/AMAN/1524 HRS**

**SHUKLA DP-1 08.11.2025**

**RIJIJU- PARLIAMENT SESSION**

Parliamentary Affairs Minister Kiren Rijiju today informed that President Droupadi Murmu has approved the proposal of the Government to convene the Winter Session of Parliament from 1st December 2025 to 19th December, 2025. In a social media post, Mr Rijiju said that the Government is looking forward to a constructive and meaningful session that strengthens democracy and serves the aspirations of the countrymen.

**<><>AMAN/1307**

**REV. MEN'S CRICKET T20**

In Cricket, the final T20I between India and Australia at the Gabba in Brisbane today was abandoned due to rain, giving India a 2-1 series victory. Before play

was halted, India reached 52 without loss, with Shubman Gill on 29 and Abhishek Sharma on 23. Australia's captain Mitchell Marsh had won the toss and elected to bowl first. With the result, India extended their 17-year unbeaten streak in T20I series against Australia.

**JPG/NET/1650 HRS**